క్లుప్తంగా

సేంద్రియ సాగుతో మంచి ఫలితాలు


మాట్లాడుతున్న ఏడీఏ ప్రియదర్శిని

రామడుగు: సేంద్రియ సాగుతో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని చొప్పదండి డివిజన్ ఏడీఏ ప్రియదర్శిని అన్నారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం ఎన్ఎంఎన్ఎఫ్ (జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం) లో భాగంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు సేంద్రియ సాగు పైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. హార్టికల్చర్ ఆఫీసర్ రోహిత్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి త్రివేదిక, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన


రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

హుజూరాబాద్‌రూరల్: మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ విద్యార్థులు జమ్మికుంట కేవీకేలో శిక్షణ పొంది శుక్రవారం రంగాపూర్ గ్రామంలో పర్యటించారు. రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. సేంద్రియ విధానం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రైతులు స్వామిరెడ్డి,శ్రీనివాస్, గోసుకుల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు

హుజూరాబాద్: మున్సిపల్ పరిధి పదోవార్డు ఇప్పలనర్సింగాపూర్ గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించామని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ప్రజలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించామని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అనంతరం మురుగు కాలువలను శుభ్రం చేయించి, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగింపజేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఉన్నారు.

సభ్యత్వ నమోదు


పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదులో టీచర్లు

శంకరపట్నం: మండంలోని కొత్తగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఉపాధ్యాయుల పదోన్నతి, పెండింగ్ బకాయిలు ప్ర భుత్వం చెల్లించేలా పీఆర్‌టీయూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు, రాష్ట్ర బాధ్యులు వెంకటరమణారెడ్డి, లింగారెడ్డిలు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వపై అవగాహన


మాట్లాడుతున్న మరియాదాస్

జమ్మికుంట: పట్టణంలోని కేవీకేలో ధాన్యం నిల్వలపై డబ్ల్యూడీఆర్ఏ(వేర్ హౌజింగ్ డెవలప్‌మెంట్ రెగ్యులేటరీ అథారిటీ)పై శుక్రవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ మొక్కల పరిరక్షణ సంస్థ డైరెక్టర్ డా.మరియదాస్ మాట్లాడుతూ గోదాంల్లో ధాన్యం నిల్వ చేసి విలువ పెరిగినప్పుడు అమ్ముకుంటే రైతులు లాభాలు పొందవచ్చాన్నారు. నిల్వలపై బ్యాంక్ రుణాలు పొందవచ్చని, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్‌రావు, ప్రశాంతి, శ్రీనివాస్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

టీచర్ల డిప్యుటేషన్ ఉత్తర్వులు సవరించాలి

జమ్మికుంట: టీచర్ల డిప్యుటేషన్ ఉత్తర్వులను సవరించాలని, మండల విద్యాధికారుల తప్పుడు రిపోర్టుల వల్ల సమస్యలున్నాయని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి అవినాష్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. తరగతికి ఒక టీచర్ ఉండాలనే ఉపాధ్యాయుల భావనను పూర్తిగా విస్మరించి, తక్కువ విద్యార్థులు ఉన్నారనే నెపంతో తీసివేయడం జరుగుతుందన్నారు. నిబంధనలకు లోబడి టీచర్లు పని చేస్తున్నారని తెలిపారు.

ప్రమాదకరంగా పాత వంతెన



- రెండు వైపులా కూలిపోయిన రక్షణ గోడలు
- పట్టించుకోని అధికారులు, నాయకులు
- మరమ్మతు చేయాలని, ప్రయాణికులు, వాహనదారుల విజ్ఞప్తి

రామడుగు: కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారి మండలంలోని వెదిర గ్రామ శివారులోని పురాతన వంతెన ఎప్పుడు కూలుతుందోనని ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. వంతెన ఇరువైపులా రక్షణ గోడలు కూలిపోవడంతో వాహనాలు అదుపుతప్పితే పెనుప్రమాదం చోటుచేసుకుంటుందని, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 80 సంవత్సరాల క్రితం సింగిల్ రోడ్డుగా ఉన్నప్పుడు గ్రామంలోని నెమల్ల చెరువు, పంట పొలాల నుంచి వచ్చే నీరు వెళ్లడం కోసం వంతెన నిర్మించారు. ఇరవై ఏళ్ల క్రితం డబుల్ రోడ్డుగా విస్తరణలో భాగంగా పాత వంతెన పక్కనే మరో వంతెన నిర్మించారు. కాగా పాత వంతెనపై నుంచి జగిత్యాల వెళ్లే వాహనాలు, కొత్త వంతెన పైనుంచి వాహనాలు కరీంనగర్ వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. కానీ అధికారులు పాతదానికి మరమ్మతులు చేయడం మరిచారు. దీనిపై పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి, భారీ వాహనాలు వంతెన రక్షణ గోడలను ఢీకొనడంతో పూర్తిగా కూలిపోయాయి. ఏళ్లు గడుస్తున్నా అధికారులు స్పందించడం లేదు. దీంతో ఎప్పుడు ఏ వాహనం పడిపోతుందో తెలియని దుస్థితి నెలకొంది. నిత్యం వందలాది వాహనాలు వెళ్లే వంతెన అత్యంత ప్రమాదకరంగా ఉన్నప్పటికీ కనీసం మరమ్మతులు చేపట్టకపోవడం పట్ల వెదిర గ్రామస్తులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతు కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా అధికారులు కృషి చేయాలని వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు

- మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి
- కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


రేషన్ కార్డులు అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

తిమ్మాపూర్: అర్హులైనవారందరికీ రేషన్‌కార్డులు జారీ చేస్తామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పర్లపల్లి రైతు వేదిక వద్ద పర్లపల్లి, నల్లగొండ, మొగిలిపాలెం, పాలంపల్లి గ్రామాల్లోని లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళా సాధికారత కోసం చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. మహిళల ఆర్థిక పురోగతి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతోందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వం మహిళలకు అండగా నిలుస్తూ, వివిధ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ ఏడాది 150 స్వయం సహాయక సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆర్డీవో మహేశ్వర్, మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కొత్త రేషన్ కార్డులను ఆర్డీవో మహేశ్వర్‌తో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ... రేషన్ కార్డు లేకపోవడం వల్ల ప్రజలు అనేక పథకాలు కోల్పోయారన్నారు. తహసీల్దార్ కె. విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్రాచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి సంపత్ గౌడ్, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్‌కార్డులు ఎందుకు ఇవ్వలేదో ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే అన్నారు. మండల కేంద్రంలో వివిధ గ్రామాల లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేశారు. కాంగ్రెస్ అభివృద్ధి చేస్తుంటే విమర్శలు చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆర్డీవో మహేశ్వర్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, తహసీల్దార్ నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, ఆర్ఐ రఘు, రజినీకాంత్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ టవర్స్, పోల్స్ తొలగింపు



మానకొండూర్: కరీంనగర్–వరంగల్ నేషనల్ హైవే 563 పనులు ఏడాదిగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మండలంలోని చెంజర్లలో కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ టవర్స్‌తో పాటు పోల్స్ ఏర్పాటు చేశారు. అయితే ఇవి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని, సర్వీస్ రోడ్డులో వేయడంతో ప్రమాదం పొంచిఉందని, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులకు, స్థానిక కాంగ్రెస్ నాయకుడు సాయిరి దేవయ్య కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 'సాక్షి' దినపత్రికలో సైతం ఫొటో స్టోరీ ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు సర్వీస్ రోడ్డులోని టవర్స్‌ను తొలగించి, పక్కనే మరో విద్యుత్ టవర్స్ ఏర్పాటు చేస్తుండటంతో వాహనదారులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన నాయకులు

జమ్మికుంట: ఖమ్మం జిల్లాలో పీడీపీఎస్ (ప్రైస్ డెఫిసియెన్సీ పేమెంట్ స్కీం)పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ అడ్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పీడీపీఎస్ పైలెట్ ప్రాజెక్టుగా కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, వరంగల్ కటకం పెంటయ్య, మొగిలి చంద్రమౌళి లింగారెడ్డి జమ్మికుంట అడ్తిదారులున్నారు.

పోలీస్ స్టేషన్లను సందర్శించిన అదనపు డీసీపీ

శంకరపట్నం: కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌ను అదనపు డీసీపీ భీమ్‌రావ్ శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వం స్టేషన్ హౌజ్ ఆఫీసర్, సిబ్బందికి అందించిన వాహనాలు, పరికరాలను పరిశీలించారు. పనితీరును అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలతో పాటు కేసుల పురోగతి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ వెంకటి, ఎస్సై శేఖర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సైదాపూర్: సైదాపూర్ పోలీస్ స్టేషన్‌ను అదనపు డీసీపీ భీమ్‌రావ్ తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ తిరుపతికి సూచించారు. స్టేషన్‌కు వచ్చిన కేసులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

మానకొండూర్: మానకొండూర్ పోలీస్ స్టేషన్‌ను అదనపు డీసీపీ మేకల బీమ్‌రావు పరిశీలించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలు, రికార్డులను పరిశీలించారు.

బాధ్యతలు స్వీకరణ

జమ్మికుంటరూరల్: జమ్మికుంట ఎంపీడీవోగా విజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం అధికారులు, సిబ్బంది శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. తిమ్మపూర్ ఎంపీడీవోగా విధులు నిర్వహించారని బదిలీపై జమ్మికుంట వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విజయవంతం చేయండి

చిగురుమామిడి: హుస్నాబాద్‌లో 20న ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తున్నామని పార్టీ జిల్లా అధ్యక్షుడు తాల్ల నరేశ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు, మాదిగ జాగృతి సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు వెంకటేశ్వర గార్డెన్స్‌లో సాయంత్రం నిర్వహించే సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సభకు బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

తరలిన మున్నూరుకాపు నాయకులు

జమ్మికుంట: కరీంనగర్ జిల్లా కేంద్రంలో బృందావన్ గార్డెన్స్‌లో మున్నూరుకాపుల సన్నాహక సమవేశానికి జమ్మికుంట నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జి మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సారంగం, సాయిని రవి, పుప్పాల రాజరావు, నాయకులు తోట లక్ష్మణ్, రమేష్, ఆకుల రాజేందర్, పంతాటి రవీందర్, శెట్టి రాజమౌళి, ఎడ్ల రాజేందర్, చందా మహేందర్, ఓదెలు, మహిపాల్, స్వామి తదితరులున్నారు.

నేత్రదానంపై అవగాహన

జమ్మికుంట: పట్టణానికి చెందిన మాడ విజలక్ష్మి గుండెపోటుతో మృతి చెందగా సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు నరహరి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వాహకులు నేత్రదాత సంస్మరణ సభ నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి నివాళి అర్పించి, మృతుని కుటుంబ సభ్యులు, బంధు,మిత్రులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులు, బంధువులకు జ్ఞాపిక అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావన్‌కుమార్,ముస్తాల జగదీశ్వర్, వెంకటేశ్వర్లు, చిటికెన శివానందయ్య,చిదురాల శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్షను సందర్శించిన డైరెక్టర్

వీణవంక: మండలంలోని హిమ్మత్‌నగర్‌లో గ్రామస్తులు చేపడుతున్న నిరసన దీక్ష తొమ్మిదో రోజుకు చేరింది. దీక్షా శిబిరాన్ని టీజీఎండీసీ డైరెక్టర్ జయపాల్ రెడ్డి సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక లారీలతో ఉపాధిని కల్పించాలని కోరారు. కొండపాక గ్రామస్తులు మాత్రమే ఉపాధి పొందుతూన్నారని దీనివల్ల నష్టపోవాల్సి వస్తుందని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో గెల్లు మల్లయ్య, మ్యాక సమ్మయ్య, తిరుపతి రెడ్డి, కొండాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎన్నికలపై దృష్టిసారించాలి

ఇల్లందకుంట: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకుపోవాలని బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాట చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీలో వర్గపోరుకు కారణమైన వారి మాటలు నమ్మకండా ముందుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త శ్రీనివాస్, అబ్బిడి తిరుపతిరెడ్డి,మురహరి గోపాల్, తాళ్ల పాపిరెడ్డి,ఇంగ్లే రమేష్, దుర్గయ్య, కొక్కుల దేవేందర్, సంజీవ్, సమ్మయ్య, మురళి,ఐలయ్య,నారాయణ తదతరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన

చొప్పదండి: బాలికల్లో శారీరక మార్పులు సహజమేనని వాయిస్ – 4 సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఐశ్వర్య అన్నారు. రుక్మాపూర్‌లోని ఆదర్శ పాఠశాలలో బాలికలకు ఆత్మ విశ్వాసం, స్వీయ సంరక్షణ, హక్కులు, బాధ్యతలపై సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కలిగించారు. పాఠశాల స్థాయిలోనే బాలికలు జీవన విధానం మార్చుకోవాలని సూచించారు.సంస్థ ద్వారా పరిచయ్, దిశ, సఖీ, పీర్ లీడర్‌షిప్ అనే మూడు దశల్లో శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, క్యాంపు కోఆర్డినేటర్‌లు అంజుశ్రీ, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై..

జమ్మికుంట రూరల్: మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలో విద్యార్థులకు హెల్త్ ఎడ్యూకేటర్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై శుక్రవారం అవగాహన కల్పించారు. వర్షాకాలంలో డెంగీ, మలేరియా, వంటి వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సదానందం, ఉపాధ్యాయులు సిద్దు జార్జ్, ఏఎన్ఎం రమ, ఆశా కార్యకర్తలు మల్లేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్

జమ్మికుంట: గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మాట్లాడారు. నియోజకవర్గంలో కొత్తగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని, 12 వేల మంది మార్పులు చేసుకున్నారని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి భయమని, అందుకే సీఎం ఫొటో తీసి చెక్కులు పంపిణీ చేస్తున్నాడని ఆరోపించారు. ప్రొటోకాల్ అని చెప్పుకుంటూ తిరిగే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సీఎం ఫోటో లేకుండా చెక్కులు పంపిణీ చేయడం ఏంటని ప్రశ్నించారు. చెక్కుల పంపిణీలో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని వెంటనే అందజేయలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు దేశినికోటి, సుంకరి రమేష్, సాయిని రవి, మొలుగూరి సదయ్య, పూదరి శివకుమార్ రేణుక, పూల్లూరి సదానందం మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు తొలగించారని ఫిర్యాదు

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ బీసీ కాలనీ రోడ్డును జేసీబీ, ట్రాక్టర్‌తో మాజీ సర్పంచ్ కాటం శివారెడ్డి, ఇద్దరు కొడుకులు తొలగించారని తహసీల్దార్ సురేఖ, మండల పరిషత్ అధికారులకు శుక్రవారం కాలనీ ప్రజలు ఫిర్యాదు చేశారు. రోడ్డును తొలగించినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అంగన్‌వాడీల్లో శుక్రవారం సభ

గన్నేరువరం: గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతమై మహిళలుగా తీర్చిదిద్దడానికి అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహిస్తున్న సీడీపీవో శ్రీమతి తెలిపారు. హన్మాజిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

శంకరపట్నం: మండలంలోని చింతగుట్ట , లింగాపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభలు జరిగాయి. గర్భిణులు పోషకాహారం తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ఐసీడీఎస్‌సూపర్ వైజర్ పద్మ అన్నారు. సమతుల ఆహారం, తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్య సిబ్బంది వివరించారు.



చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో చెట్లపై నుంచి విద్యుత్ తీగలు ఉండటం వల్ల వర్షం పడినప్పుడు షార్ట్ సర్క్యూట్ అవుతుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. చెట్ల కొమ్మలను తాకుతున్న విద్యుత్ వైర్లతో ప్రమాదం పొంచి ఉందని, ట్రాన్స్‌కో సిబ్బందికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
అశోక్, ఇందుర్తి ట్రాన్స్‌కో ఏఈ, సెల్ నంబర్ 87124 83420

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227



రామడుగు, దేశరాజ్‌పల్లి పాఠశాలల్లో బోనాల వేడుకలు

బోనాలు, గోరింటాకు వేడుకలు

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి, రామడుగు జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం బోనాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు బోనాలతో ఊరేగింపు, దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. హెచ్ఎం రమాదేవి, తిరునగరి పద్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, వనిత, ఉమాదేవి, అపర్ణలత, శ్రీలత, వెంకటలక్ష్మీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వెలిచాల జిల్లా పరిషత్ పాఠశాలలో గోరింటాకు వేడుకలు నిర్వహించారు.

ఇల్లందకుంట: మండలం రాచపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పల్లె రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గోరింటాకు పండుగ ఘనంగా నిర్వహించారు. ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఆరోగ్యకరమైన లాభాలుంటాయని, ఔషధగుణాలు రోగనిరోధకశక్తిని పెంచడానికి సహాయపడతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి,సునీత, విద్యార్థులు ,తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలకేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో శుక్రవారం ఆషాఢ బోనాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ బూర వెంకటేశ్వర్లు, ప్రిన్స్‌పాల్ భాను చైతన్య, వైస్ ప్రిన్స్‌పాల్ లత, అకాడమిక్ అడ్వైజర్ వేముల నాందేవ్, ఉపాధ్యాయులు శిరీష, శ్వేత, లాస్య, లత, రేణుక, లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రామడుగు మండలం వెలిచాల, ఇల్లందకుంట మండలం రాచపల్లి పాఠశాలల్లో గోరింటాకు వేడుకలు

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి


అంగన్‌వాడీలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

గంగాధర: విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఇంగ్లిష్, హిందీ, తెలుగులో ఎనిమిదో తరగతి విద్యార్థులు, ఆటల్లో ఏడో తరగతి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులు, పిల్లలకు అందించే పౌష్టికాహారాన్ని పరిశీలించారు. మండలంలోని మధురానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రిలో మందుల నిల్వ, ప్రసవాల గదిని, ఔట్‌పేషంట్ విభాగం పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మల్లాపూర్ గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభకు హాజరయ్యారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. మహిళలకు 53 రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ అనుపమరావు, ఎంపీడీవో రాము, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్‌రావు, వైద్యాధికారి శ్వేత, ఎంపీవో గౌరి రమేష్ తదితరులున్నారు.

చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు


మాట్లాడుతున్న టాస్క్‌ఫోర్స్ ఎస్సై సురేందర్

గంగాధర: విద్యార్థులు, యువకులు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కేసుల పాలవుతారని, బంగారు భవిష్యత్ నాశనం అవుతుందని ఎస్సై వంశీకృష్ణ సూచించారు. మండలంలోని మధురానగర్ చౌరస్తా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్యం, జీవితంపై వాటి ప్రభావం అనే అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

గన్నేరువరం: సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, షీ టీమ్స్ సేవలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని టాస్క్‌ఫోర్స్ ఎస్సై మామిడాల సురేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కల్పించారు. సోషల్ మీడియా గుర్తు తెలియని వ్యక్తులను పరిచయం చేసుకోవద్దని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రామయ్య, షీ టీం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.